ఆకస్మిక తనిఖీలు
అబాసుపాలు

- తూనికలు కొలతలశాఖలో సిబ్బంది అత్యుత్సాహం
- పెట్రోల్‌బంకుల యజమానులకు ముందస్తు సమాచారం
- తనిఖీల సమయాల్లో అప్రమత్తంగా ఉంటున్న నిర్వాహకులు
- ఇతర సమయాల్లో మీటర్ ట్యాంపరింగ్, కల్తీలతో దోపిడీ
- పట్టుబడినా కేసుల నమోదు కాకపోవడంతో విమర్శలు

బంకుల్లో కనిపించని కొలమానాలు.. హైదరాబాద్ పరిధిలోని పెట్రోల్‌బంకుల్లో సగానికిపైగా అసౌకర్యాల మధ్య నడుస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. చాలా బంకుల్లో కొలమానాలు లేని పరిస్థితి కనిపిస్తుంది. పెట్రోల్ డీజిల్ పోయించుకునేటప్పుడు వినియోగదారుడికి కల్తీ జరిగినట్లు అనుమానం వచ్చినా, తక్కువ కొట్టినట్లు అనిపించినా చెక్ చేసుకునేందుకు ప్రతి బంకులోనూ నిర్వాహకులు పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి. నిబంధనల ప్రకారం ఫిల్టర్ టెస్ట్ పేపర్‌ను, డెన్సిటీ హైడ్రోమీటర్, 5లీటర్ల కొలమానం ప్రతి బంకులో అందుబాటులో ఉంచాలి. ఏ వినియోగదారుడు అడిగినా నిర్వాహకులు తప్పనిసరిగా వీటిని అందజేయాలి. కానీ ఎక్కడా ఆయా పరికరాలు అందుబాటులో ఉండని పరిస్థితి ఉంది. ఒకవేళ ఎవరైనా వినియోగదారుడు తప్పనిసరిగా కావాలని అడిగితే నీకు ఇష్టమైతే పోయించుకో లేకుంటే లేదు అంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నారని వాపోతున్నారు.

హైదరాబాద్, నవంబర్ 26,ప్రభాతవార్త: వాహనాలు పెరిగాయి. పెట్రో ఉత్పత్తుల వాడకమూ పెరిగింది. ప్రస్తుతం ధనిక పేద అనే తేడా లేకుండా పెట్రోల్, డీజిల్, ప్రతి ఒక్కరికీ నిత్యావసరాలుగా మారాయి. ప్రతి ఒక్కరూ ఏదో ఒక వాహనం వినియోగిస్తూనే ఉన్నారు. వాటితో పాటు రవాణాకోసం నగర వ్యాప్తంగా అనేక రకాల వాహనాలు తిరుగతాయి. దీంతో ఇంధన వినియోగం రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతుంది. ఈ క్రమంలో వినియోగదారుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న కొందరు పెట్రోల్ బంక్ డీలర్లు, బంకుల యజమానులు అక్రమాలకు పాల్పడుతూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. తూనికలు కొలతల అధికారుల లెక్కల ప్రకారం హైదరాబాద్, రంగారెడ్డి పరిధిలో 500లకు పైగా

పెట్రోల్ బంకులు ఉంటే అందులో హైదరాబాద్‌లో 178కాగా, రంగారెడ్డి పరిధిలో దాదాపు 330 వరకు ఉంటాయి. ట్యాంపరింగ్ చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారన్న ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తుండటంతో ఇటీవల ఉన్నతాధికారులు ఆదేశాలతో తూనికలు కొలతల అధికారులు ముమ్మర దాడులు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో 8పెట్రోల బంకుల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు 5లీటర్ల పెట్రోల్‌కు 25ఎంఎల్ తక్కువగా ఉన్నట్లు గుర్తించి మూడు బంకులపై కేసులు నమోదు చేశారు. అదే రోజు హైదరాబాద్ పరిధిలోని 10పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి కేసు నమోదు కాలేదు. దీంతో పలువురు వినియోగదారులు కేసులు నమోదు కాకపోడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ బంకుల నిర్వాహకుల సమాచారాన్ని ముందుగా చేరవేడయం వల్లే ఎలాంటి కేసులు నమోదు కాలేదని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు దాడులకు బయలుదేరే ముందు నిర్వాహకులకు సమాచారాన్ని చేరవేయడంగానీ, క్రింది స్థాయి సిబ్బంది ద్వారా కానీ సమాచారం వెల్లడంతో బంక్‌ల నిర్వాహకులు మీటర్లను సెట్ చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.

వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. బంకుల్లో వెళ్లినప్పుడు వినియోగదారులు ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా గమనించాలి. వాహనాల్లో పెట్రోల్ పోయించుకునే ముందు తప్పనిసరిగా ఎన్సూర్‌పై జీరో అయిందో లేదో చూసుకోవాలి. పెట్రోల్ యంత్రంపై తూనికలు,కొలతలు శాఖ ముద్రను గమనించాలి. పెట్రోల్‌లో వైట్ పెట్రోల్, నాఫ్తా, కిరోసిన్ కలిపే అవకాశం ఉంది. అనుమానం వస్తే వెంటనే పెట్రోల్ పేపర్‌ను తీసుకుని పరిశీలించాలి. పెట్రోల్,డీజిల్‌పై అనుమానం వస్తే డెన్సిటీ హైడ్రోమీటర్ ఇవ్వకుంటే తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేయాలి.

హైదరాబాద్ వార్త

నాట్యమనోహరం.. రసభరితం
మాలతి కూచిపూడి నృత్యం

నవంబరు 26 ప్రభాతవార్త : రవీంద్రభారతి, విదేశాల్లో ఉంటున్నా కళపట్ల మక్కువ, ఆసక్తి అనురక్తి ఉంటే వయస్సు ఏమాత్రం అడ్డు కాదని నిరూపిస్తూ 5దశకాలు పూర్తిచేసుకున్న మాలతీ శ్రీనివాస రావి శనివారం ఉదయం అంత రాష్ట్రీయం యఖ్యాతిగాంచిన కళాల ప్రధాన రవీంద్రభారతిలో లో కూచిపూడి మందిరం రంగప్రవేశం లో నాట్యచాతుర్యాన్ని అత్యంత అద్భుతంగా నాట్యమనోహరం, నవరసభరితంగా ప్రదర్శించి తన ప్రతిభను చాటుకొని విచ్చేసిన అశేష ప్రేక్షకుల హర్షధ్వానాలు మధ్య శుభాశీస్సులు అభినందనలు అందుకుంది. మాలతి తన కూచిపూడి రంగ ప్రవేశ ప్రదర్శనను ఆదిశంకరాచార్య గణేష పంచరత్నం అంశంతో ప్రారంభించి సిద్ధేం ద్రయోగి భామాకలాపం, అన్న మయ్య కీర్తన, నారాయణతీర్థ తరం గం, జయదేవ అష్టపది, త్యాగరాజ కీర్తన, దయానంద సరస్వతి భో శంభో శృతి లయ బద్ధంగా అద్భుతమైన ముఖకవళికలు పదనర్తనతో హావభావాలను ప్రదర్శించి ప్రశంసలందుకుంది. బాలాజీకుమార్ నట్టువాంగం, నృత్యదర్శకత్వం వహించగా ఎం.శ్రీనివాస్ ఘట్టం, నాగేశ్వరరావు మృదంగం, అనీల్ కుమార్ వయోలిన్, వెంకటేష్ వేణువు, సుధాకర్ వీణలతో వాద్య సహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. చివరిగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు మాలతిని ఎంతగానో అభినందించి ఘనంగా సత్కరించారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు
డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, నవంబర్ 26 ప్రభాతవార్త: దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్‌లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ టీటీయూసీ అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో కొనసాగుతున్న స్విమ్మింగ్ పూల్, మల్టిపర్పస్ హాల్ నిర్మాణం పనులను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమలు, మలేరియా వ్యాదుల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అధికారులు సైతం తరు చు ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. దోమల నివారణ కు 10 పోర్టబుల్ యంత్రాలతో 64 మౌంటెండ్ వాహనం ద్వార 74 మిషన్లతో ఫాగింగ్ చేపడుతున్నా మని వెల్లడించారు. ఎంటమాలజీ విభాగం సిబ్బంది వారికి కేటాయించిన ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

మహిళల హక్కుల కోసం ప్రత్యేక కృషి చేసిన మహనీయులు అంబేద్కర్
మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి

రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

బేగంపేట నవంబరు 26, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ సమన్యాయం అందించే ఉన్నత లక్ష్యాలతో రూపొందించిన రాజ్యాంగం మనదని,మహిళల హక్కుల కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ కార్యాలయంలో శనివారం భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి ఆమె పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ బాటలో తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ పయనిస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని, దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం మనదని ఆమె పేర్కొన్నారు. మన రాజ్యాంగం ప్రకారం మహిళల హక్కులు ప్రధానంగా సమానత్వం,గౌరవం,మరియూ వివక్ష నంచి స్వేచ్ఛ మహిళల హక్కులను రక్షించే వివిధ చట్టాలను కలిగి ఉందని అన్నారు. ప్రతి మహిళ భారత రాజ్యాంగంలో మహిళల కోసం అంబేద్కర్ రూపొందించిన చట్టాలు,ఐపీసీ సెక్షన్ల గురించి తెల్సుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేసారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా మహిళా యూనివర్శిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే నని ఆమె అన్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం ద్వారా మరియూ ఈ మెయిల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని సునీతా లక్ష్మారెడ్డి తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సెక్రటరీ కృష్ణకుమారి,సెక్షన్ ఆఫీసర్ సునీతా,నిత్య,అరుణ,సోషల్ కౌన్సిలర్ కవిత మరియూ సిబ్బంది పాల్గొన్నారు..

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వి.హెచ్

సైఫాబాద్, నవంబరు 26 ప్రభాత వార్త: భారత రత్న, ప్రపంచ మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 73వ దినోత్సవ వేడుకలు శనివారం ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట ఘనంగా జరిగాయి. పలు పార్టీల నేతలు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు ఇందిరాశోభన్, డాక్టర్ సుధాకర్, రాకేష్, డా.బిఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెడరేషన్ నాయకులు బి.వి.వినోద్, డా.కుమార్, సుదీశ్, రాజేంద్రకుమార్, శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ, బహుజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు వలిగోండ శ్రీనివాస్, దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేవునూరి శ్రీణివాసు, నగర కార్యనిర్వాహక అధ్యక్షుడు సుబ్బారావు, డిబిఎస్ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. ఇదిలా ఉండగా డిఎస్సీ-2008 మెరిట్ క్యాండిట్స్ అసోసియేషన్ అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పు ప్రకారం తమకు ఉద్యోగాలు కల్పించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. వీరి ఆందోళనకు ఇందిరాశోభన్, డాక్టర్ సుధాకర్ మద్దతు ప్రకటించారు.

వైద్యం, ఆరోగ్య రంగాలకు ప్రాధాన్యత
హోంమంత్రి మహమూద్ అలీ

టిఫా స్కాన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ

చార్మినార్, నవంబరు 26 ప్రభాతవార్త : ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. శనివారం పేట్లాబుర్జు ప్రభుత్వ ఆధునిక ప్రసూతి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన టిఫా స్కాన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ ఆసుపత్రులలో అధునాతన పరికరాలను ఏర్పాటు చేయడంతో పాటు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ శ్వేతా మహంతి, డిఎంఈ రమేష్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రేమలత, మాజీ కార్పొరేటర్ మహ్మద్ గౌస్, దీపాంకర్‌పాల్ పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్‌లో బయోగ్యాస్ ప్లాంట్

మెహిదీపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త : గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్‌లో చేపట్టిన బయోగ్యాస్ ప్లాంట్ పనులు తుదిదశకు చేరుకున్నాయి. పాడైపోయిన కూరగాయలతో బయోగ్యాస్‌ను తయారు చేసేందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్‌లో సంయుక్తంగా చేపట్టిన నిర్మాణ పనులను తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో పాటు ఇండియాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్, కెమికల్స్ టెక్నాలజీ (ఐఐసిటీ) అధికారులు మార్కెట్‌లోని బయోగ్యాస్ నిర్మాణ పనులను పరిశీలించి చేపట్టాల్సిన చర్యల గురించి పరిశీలించారు. బయోగ్యాస్ ద్వారా ప్రతిరోజు 5 టన్నుల కూరగాయల వ్యర్థాలతో గ్యాస్‌ను తయారు చేసి ఎల్‌పిజి స్థానంలో వాడుకోవచ్చని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సీఎస్ఐఆర్ చీఫ్ సైంటిస్ట్ గంగాగ్నిరావు, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మహర్ష, డీఈ రవీందర్, కన్సల్టెంట్ ఉమామహేశ్వర్, ఆహుజా ఇంజనీరింగ్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ శృతిహాజా, ఎన్. అపర్ణ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిజెపి బలంగా ఉంది
డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు

పసంగిస్తున్న బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు

హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిజెపి బలంగా ఉందని ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అన్నారు. బిజెపి నగర కార్యాలయంలో అంబర్‌పేట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ శ్యామ్‌రాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి గౌతమ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ గోలి మధుసూదన్‌రెడ్డి, గద్వాల్ జిల్లా ఇంచార్జ్ వెంకటరెడ్డి, బిజెపి రాష్ట్ర నేతలు పాపారావు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు నందకిషోర్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కృష్ణగౌడ్, సందీప్ సాయి, కార్పొరేటర్లు వై.అమృత, ఉమారమేశ్ యాదవ్, జిల్లా పధాధికారులు వనం రమేశ్, చిట్టి శ్రీధర్, సూర్యప్రకాశ్‌సింగ్, బుచ్చిరెడ్డి, కత్తుల సుదర్శన్, వినోద్‌యాదవ్, రమేశ్‌యాదవ్, యశ్వంత్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంబర్‌పేట అసెంబ్లీ చరిత్రలో బిజెపి ఆరుసార్లు జరిగిన ఎన్నికల్లో గెలవడం జరిగిందని, సంస్థాగతంగా బిజెపి మరింత పటిష్టం చేసే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అవినీతి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అంతం చేసి, బిజెపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

చింతల్లో రాజ్యాంగం అమోదించిన రోజు

మెట్టుగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త: చింతల్ బస్తీలో బిజేపీ డివిజన్ ఎస్సీ మోర్చ అధ్యక్షులు కరుణాకర్ ఆద్వర్యంలో ఘనంగా రాజ్యాంగం అమోదించిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్, ఆకుల శ్రీనివాస్, సతీష్‌రెడ్డి, బిక్షపతి,గోవర్ధన్, నవీన్, కృష్ణమూర్తి, భాను ప్రకాష్, సరోజ, ఎద్దు సుబ్బారావు తధితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి అధునాతన వైద్య పరికరాలు : మంత్రి తలసాని

టిఫా స్కానింగ్ మిషన్‌లను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, వైద్యులు

సికింద్రాబాద్, నవంబర్ 26 ప్రభాతవార్త : ప్రభుత్వ వైద్య సేవలలో పెను మార్పులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వానిదేనని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. శనివారం గాంధీ హస్పిటల్‌లో ఏర్పాటు చేసిన 2 టిఫా స్కానింగ్ మిషన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఫా స్కానింగ్‌తో గర్భంలో ఉన్న శిశువు ఆరోగ్య స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ స్కానింగ్ కోసం ప్రైవేట్ హాస్పిటల్స్‌లో రూ. 3నుండి 5వేల రూపాయలు వసూలు చేస్తారని, ప్రభుత్వ ఆస్పత్రులలో ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రూ 20 కోట్లతో 56 టిఫా స్కానర్‌లు కొనుగోలు చేసి ఈ ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ హాస్పిటల్స్‌లలో ప్రారంభించినట్లు వివరించారు. ఈ స్కానర్‌తో గర్భిణికి పరీక్ష నిర్వహించడం వలన గర్భంలోని శిశువు అవయవాల ఎదుగుదలలో లోపాలు ఉంటే ముందే తెలుసుకొని అవసరమైన జాగ్రత్తలు తీసుకొనే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వందల కోట్ల రూపాయల వ్యాయంతో అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకు రావడమే కాకుండా హాస్పిటల్స్ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఒకప్పుడు నేనురాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే వారిని ప్రభుత్వం అనేక రకాల వైద్య సేవలు, అధునాతన వైద్య పరికరాలను తీసుకురావడంతో నేడు ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చేవారి సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన గాంధీ హాస్పిటల్‌లో కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా అనేక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ఇప్పటికే గాంధీ హాస్పిటల్‌లో క్యాథ్‌ల్యాబ్‌ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. దీనితో గుండే సంబంధిత ఇబ్బందులను గురించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం, వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇదే కాకుండా సీటీస్కాన్, ఎంఆర్ఐ స్కాన్, వంటివి కూడా అందుబాటులోకి తీసుకువచ్చిన విషయాన్ని వివరించారు. ఈ కార్యాక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, కార్పొరేటర్ హేమలత, ఆర్ఎంఒ విజయకృష్ణ, శాంతి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అబ్బుర పరుస్తున్న విద్యార్థుల సైన్స్‌ఫేర్

సైన్స్ ఫేర్‌ను ప్రారంభిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్

తార్నాక, నవంబర్ 26 ప్రభాతవార్త: తెలంగాణ సైన్స్ అకాడమి ఆద్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన 15వ రిజీనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫైయిర్ అబ్బుర పరిచాయి. విద్యుత్ తయారీ యంత్రం, పంటలను కాపాడే ప్రయత్నం, సేంద్రియ ఎరువులను ఉపయోగించకుండా పంటలను పండించే విదానం, విద్య,వైద్యం, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, సోలార్ విద్యుత్‌తో పాటు వందలాది మంది విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్స్ ఆలోచింపచేసే విదంగా తయారు చేశారు. విద్యార్థుల సైన్స్ ఫెయిర్‌తో వారిలో ఉన్న మేదస్సును తెలియజేస్తున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి సైన్స్‌ఫెర్‌లు విద్యార్థుల్లో ఉన్న టాలెంట్‌ను వెలికి తీసేందుకు ఉపయోగపడుతాయన్నారు. అనంతరం టిఎస్ఎఫ్ఏ అధ్యక్షులు డా.అజీజూర్ రెహమాన్, టిఎస్ఎఫ్ఏ ఉపాధ్యక్షులు ప్రభాకర్ గంధారి మాట్లాడుతూ సైన్స్ ఫెర్‌లో విద్యార్థుల ప్రతిభకు అద్దం పట్టే విదంగా ప్రదర్శనలు చేయడం సంతోషం అన్నారు. ప్రజల యొక్క సమస్యల పరిష్కారం దిశగా ఈ సైన్స్ ఫెర్ ఉందన్నారు. వారిలో ఉన్న సృజనాత్మకతను, శాస్త్రీయంగా పెంపొందించేందుకు తాము కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ ఫెర్‌లో వివిద స్కూళ్లు, కాళాశాలల నుంచి వందలాది మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఓ.యూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, ఐఐసీటీ సైంటిస్ట్ డా. శ్రీధర్, డా. అబ్దుల్ కమాల్ నాజిర్, డా. సుల్తాన్ అలి చౌదరి, సుల్తాన్ మెహిదిన్ షరీఫ్, నాసిర్ ఫాతిమ, సమీర్ ఖాన్, గఫుర్ ఉన్నీసా, డా. ఎస్. శ్రీధర్, డా. ఎస్. మక్బూల్ అహ్మద్, రోహిణితో పాటు పలువురు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

బోరబండ సైట్ 3లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, నవంబర్ 26, ప్రభాతవార్త : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని హైదారాబాద్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. బోరండ సైట్ 3లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో మల్లెపల్లి లక్ష్మయ్యతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు మోతీనగర్ చౌరాస్తాలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో బోరబండ మీదుగా సైట్ 3వరకు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మేల్యే మాట్లాడుతూ భారత రత్న రాజ్యాంగ రూపకల్ప డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రముఖ న్యాయవాది అనీ ఆర్థిక శాస్త్ర వేత్త అనీ అంటరాని తనం నిర్మూళనకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల కోసం దళిత బందు పధకాన్ని ప్రకటించారని దీని వలన దళిత సేవకులు ఆర్థికంగా సామాజికంగా స్థిరపడ్డారని అన్నారు. ఎస్‌పిఆర్ హిల్స్‌లో దళిత స్టడీ భవన్‌ను నిర్మించడం జరుగుతుందని దాదాపు 27అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తొందరలోనే ప్రారంభమవుతుందని తెలిపారు. రహ్మాత్‌నగర్‌లో యూసుఫ్‌గూడలో మరో రెండు అంబేద్కర్ విగ్రహాలని త్వరలోనే ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నూతనంగా నిర్మిస్తున్న సచివాలయానికి డాక్టర్ బిఆర్అంబేద్కర్ పేరుపెట్టడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. దేశంలో ఏముఖ్యమంత్రి చేయని విధంగా దళితుల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషిచేస్తున్నారని ఆన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు కృష్ణమోహన్, ఏడి మధు, డివిజన్ ఇన్‌చార్జ్ సిరాజ్, విజయ్‌కుమార్, బాబు రావు, ధర్మ, సరళ, పద్మ, చంద్రకళ, బాబానాయక్, యూసుఫ్, జిడి రాజు, ఆర్ దత్తు, లక్ష్మీనరసింహ, తదితరులు పాల్గొన్నారు.

సన్‌సిటీలో "ఎస్‌బిఐ మినీ ర్యాక్‌పిసి" సెంటర్ ప్రారంభం

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని సన్‌సిటీలో "మినీ ర్యాక్‌పిసి వికారాబాద్" శాఖను ప్రారంభిస్తున్న ఎస్‌బిఐ జీఎం దెబాసిస్ మిత్ర

నార్సింగి, నవంబర్ 26 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని సన్‌సిటీలో "ఎస్‌బిఐ మినీ ర్యాక్‌పిసి" వికారాబాద్ శాఖను ఎస్‌బిఐ జీఎం దేబాసిస్ మిత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన వారికి హౌసింగ్ లోన్, ఎడ్యుకేషనల్ లోన్‌ల ను ఇవ్వడం జరుగుతుందని వివరించారు. గండిపేట్, రాజేంద్రనగర్ మండల పరిసర ప్రాంతాలలో ప్రజలంతా ఈ పీసీ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కష్టమర్ల విశ్వాసంను మరింత పెంచుకునేందుకు ఎస్‌బిఐ నిజాయతీ, నిబద్ధతతో పని చేస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను చదివేందుకు ఇతర దేశాలకు వెళ్లే విద్యార్థులంటే ఈ సెంటర్‌కు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, అన్ని దృవపత్రాలు సవ్యంగా ఉంటే వీలైనంత త్వరగా లోన్ మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో పెద్ద పెద్ద అపార్టుమెంట్లు, విల్లాలు వెలుస్తున్నాయని, వీటిని కొనే కస్టమర్లకు నిబంధనలకు లోబడి హౌసింగ్ లోన్‌లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఉన్నతాధికారులు డిజిఎంలు బాలానంద్, రవీంద్ర, వికారాబాద్ ప్రాంతీయ అధికారి ఎజిఎం ఎస్.శ్రీరామకృష్ణ, శాఖ ముఖ్య అధికారి కె.అశోక్ కుమార్, కస్టమర్లు, బిల్డర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

మంత్రి శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్‌లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డినగర్, నవంబర్ 26, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం సనత్‌నగర్‌లోని సివిటాస్ అపార్ట్‌మెంట్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మంత్రి దృష్టికి పలు సమస్యలను తీసుకురాగా, సమస్యలన్నింటిని 6నెలల్లో పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. సనత్‌నగర్ మెయిన్ రోడ్ నుండి అపార్ట్‌మెంట్ ముందుగా రోడ్డును నిర్మించాలని స్థానికులు కోరగా, సిసి రోడ్డు మంజూరైందని త్వరలో పనులు ప్రారంభం అవుతాయని మంత్రి తెలిపారు. భారి వాహనాలు వస్తుండటం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విన్నవించగా, స్పందించని మంత్రి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, జోనల్ కమీషనర్ రవికిరణ్, డిసి మోహన్‌రెడ్డి, ఇఇ ఇందిరా, డిడి శ్రీనివాస్, సిఐ ముత్తుయాదవ్, ఆపార్ట్‌మెంట్ ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను బదిలీ చేయాలి

అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

నిజాంపేట, నవంబర్ 26 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు డా.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్, ఎలక్ట్రిసిటి ముఖ్యంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమీషనర్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. కమిషనర్ ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఎక్కువ కాలం సెలవుల్లో ఉంటూ సమస్యలు మరింత ఝరిలంగా మారే విధంగా వ్యవహరిస్తురన్నారు. ప్రస్తుతం ఉన్న కమిషనర్‌ను బదిలీ చేసి ఐఎఎస్‌స్థాయి అధికారిని కమిషనర్‌గా నియమించాలని డిమాండ్ చేశారు. నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య శిబిరం వద్ద బిజెపి శ్రేణులతో యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 26, ప్రభాతవార్త : జివై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ సహకారంతో శనివారం ఇంద్రహిల్స్, ఆల్విన్‌కాలనీ, శేరిలింగంపల్లి నియోజక వర్గంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బీజేవైఎం శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్, ఎం.రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరాన్ని జివై ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ గజ్జల యోగానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా దోమల ఎక్కువగా ఉన్నాయని, చలితీవ్రత రాష్ట్రవ్యాప్తంగా పెరిగిందని, చలి నుండి రక్షణ కొరకు వెచ్చని ఉన్ని దుస్తులు ధరించాలని సూచించారు. పేద ప్రజల ఆరోగ్య సంర క్షణ కొరకు బిజెపి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ప్రాపిస్తుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం అవరసమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మణిభూషన్, రామరాజు, విజిత్, రఘు, సంతోష్, రాహుల్, శివాజీ, రంజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దంపతులను బదిలీ చేయాలి

బోయినపల్లి వినోద్‌కుమార్‌కు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న ఫోరం నాయకులు

సైఫాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త: రాష్ట్రంలోని 13 జిల్లాల ఉపాధ్యాయ దంపతుల స్పౌజ్ బదిలీలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర స్పౌస్ ఫోరం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం ఫోరం ప్రతినిధి బృందం తెలంగాణ రాష్ట్ర పణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా ఫోరం కన్వీనర్ ఎస్.వివేక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దంపతులు ఒకేచోట ఉంటే ఉత్తమ ఫలితాలు సాధించగలరని సిఎం కెసిఆర్ గతంలో అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని గుర్తు చేశారు. సిఎం హామీని అమలు చేయడంలో అధికారులు చేసిన పోరపాటుకు పది నెలలుగా ఉపాధ్యాయ దంపతులు, కుంటుంబాలను నరకాన్ని అనుభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యలపై స్పందించిన వినోద్‌కుమార్ సిఎంకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖలు రాసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం నాయకుడు నరేష్ కూడా పాల్గొన్నారు.

పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పెట్టాలి

మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేశ్‌బాబు

చిక్కడపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త: ఢిల్లీలో కొత్తగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పెట్టాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. మాల మహానాడు సాధన సమితి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గోపోజు రమేశ్‌బాబు మాట్లాడుతూ భారతరత్న బిఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం గొప్పది కావడం వల్లే ఓసీ, డబ్ల్యుబీసీలు, ఎస్సీ,ఎస్టీలు, మైనారిటీలు మహిళలకు రిజర్వేషనలు పొందుతున్నారన్నారు. దేశంలో ప్రజలందరికి సమానమైన హక్కులు కల్పించారని, రాజ్యాంగంలో అన్ని కులాలకు, మతాలకు అన్ని ప్రాంతాలకు సమాన హక్కులు కల్పించడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా రాజ్యాంగ ఫలాలు ఆయా వర్గాలకు అందడం లేదన్నారు. స్వాతంత్ర్యానికి ముందు స్వాతంత్ర్యం తర్వాత భారత్ సమాజ ఉద్ధరణ చట్టాలు రూపొందించిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సలహాదారు కొంద్రు రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలికి కృష్ణ, జాతీయ కార్యదర్శి జి.నర్సింగరావు, నగేశ్, బాలరాజు, సింహాద్రి, నవీన్, సతీష్, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

భిన్న నృత్యప్రక్రియల సమాహారంగా గోల్కొండ నృత్యోత్సవ్

చిక్కడపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త: భిన్న నృత్యప్రక్రియల సమాహారంగా గోల్కొండ నృత్యోత్సవ్ సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ నిర్వహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో వైభవంగా ప్రారంభమైనాయి. తెలుగు సంప్రదాయ నాట్యం కూచిపూడిలో సంచలన విద్యార్థులు నూతనత్వంతో నర్తించారు. జార్ఖండ్‌కు చెందిన పరేశ్ ప్రసాద్ పరిట్ బృందం పురుజా చౌ నృత్య ప్రక్రియలో మహిషాసుర మర్దని అంశాన్ని అద్భుతంగా నర్తించారు. న్యూఢిల్లీకి చెందిన పద్మశ్రీ శివోన నారాయణ్ కథక్‌శైలిలో విష్ణు వందనంను రసభరితంగా ప్రదర్శించారు. కేరళకు చెందిన అనుపమ మోహన్ కూచిపూడి నాట్య అంశాలు మనోహరంగా నర్తించారు. వెస్ట్‌బెంగాళ్ కు చెందిన అంగుశుమ గుప్త కథాకాళీ ప్రక్రియలో నర్తించారు.

నేడు మణికొండలో టీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

పార్టీ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు

నార్సింగి, నవంబర్ 26 ప్రభాతవార్త : మణికొండ మున్సిపల్ పరిధిలోని సుందర్‌గార్డెన్‌లో ఈ రోజు ఉదయం 11.గంటలకు టీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని ఆ పార్టీ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు తెలిపారు. ఆదివారం ఉదయం 10గంటలకు బైక్ ర్యాలీ, కోలాటాలు, బతుకమ్మ సంబురాలు, బోనాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. మున్సిపల్‌లోని నెక్‌నాంపూర్ ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రారంభం అయ్యి అల్కాపూర్ చింతచెట్టు, ప్రతిభ స్కూల్, ఆర్.కె.సర్కిల్, ఆంధ్రాబ్యాంక్ సర్కిల్ మీదుగా సుందర్‌గార్డెన్ వరకు సాగుతుందన్నారు. సభా స్థలం వద్ద ఎమ్మెల్యే చేతుల మీదుగా టీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ పరిధిలోని టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బుద్దోలు శ్రీరాములు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఎండి.హాజీ తదితరులు

దుండిగల్, నవంబర్ 26 ప్రభాతవార్త: వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమసంఘాల ప్రతినిధులు శనివారం మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో మార్యదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పలు కార్యక్రమాలకు హాజరు కావాలనీ కోరుతూ ఆహ్వానపత్రికలు, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను త్వరితంగా పరిష్కరిస్తానని హామినిచ్చారు. అనంతరం మునుగోడు నియోజకవర్గం పరిధి కొయ్యలగూడేంకు చెందిన పలువురు ఎమ్మెల్సీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరిస్తాం

స్థానికుల సమస్యలను తెలుసుకుంటున్న సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, నవంబర్ 26 ప్రభాతవార్త : సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారంకాలనీ, దయానంద్‌నగర్ కాలనీలో నూతనంగా వేస్తున్న సిమెంట్ రోడ్ల పనులను శనివారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయా కాలనీల్లో పాదయాత్ర నిర్వహించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా కాలనీల్లో అసంపూర్తిగా ఉన్న పనులను సైతం వీలైనంత త్వరంగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్నారెడ్డి, శివాజీ, అధికారులు పాల్గొన్నారు.

బీసీ జాగృతి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జాగృతి వ్యవస్థాయ అధ్యక్షుడు మురళీకృష్ణ

హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లకుంట డివిజన్‌లోని సత్యనగర్ అంబేద్కర్ విగ్రహానికి బీసీ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు కె.మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అచ్చిని రమేశ్, ప్రధాన కార్యదర్శి కత్తుల సుదర్శన్‌రావు, యువజన విభాగం కార్యదర్శి కిషోర్‌కుమార్, స్థానిక భక్తి సంఘం అధ్యక్షుడు రామ్‌చందర్, కురుమ భిక్షపతి, జగదీశ్, తండు వీరయ్యగౌడ్, సురేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. పార్లమెంట్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని అన్నారు.

వివేకానందా డిగ్రీ కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 26, ప్రభాతవార్త : వివేకానంద డిగ్రీ కళాశాలలో ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీలతో పాటు వివిధ కంపెనీల నిపుణులతో వివేకానంద డిగ్రీ కాలేజ్ వేదికగా శనివారం ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఈ కంపెనీల ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కొరదాల నరేష్ మాట్లాడుతూ తన ఆనందాన్ని వ్యక్తపరుస్తూ విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న వివేకానంద డిగ్రీ కాలేజ్ యాజమాన్య సిబ్బందిని అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో కృసి చేస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఏ కళాశాలలో కూడా లేనివిధంగా ఎంఎన్‌సి కంపెనీల ప్లెస్మెంట్ డ్రైవ్ నిర్వమిస్తున్నందుకు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె.లావణ్య నరేష్, ఫంక్స నల్ డీన్ కె.మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్ బి.ఎన్ రాజేష్ పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

చిక్కడపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్, టిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిఆర్ఎస్ నేతలు కల్వగోపి, సిరిగిరి శ్యామ్, కార్తీక్‌యాదవ్, అజ్జు, సాయియాదవ్, సత్యనారాయణ, అరుణ్, నవీన్‌నాయక్, రవియాదవ్, మధు, నరేందర్‌గౌడ్, వెంకటేశ్, కల్పన, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ధర్నాచౌక్, నవంబర్ 26, ప్రభాతవార్త: రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటానికి న్యాయవాదులు ముందువరసలో ఉండాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం మనదేనని అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 73 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో బాధ్యత గల పౌరులుగా, న్యాయవాదులుగా రాజ్యాంగ నిర్మాతలు ఏ ఆశయం కోసం రాజ్యాంగాన్ని అందించారో గమనించి, రాజ్యాంగ మౌళిక స్వరూపాన్ని కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. నేటి వర్తమాన కాలంలో పౌరులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వసనీయత కొరవడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రజ్యాంగ నిర్మాతల స్ఫూర్తి పొంది, ప్రత్యేక చట్టాలు తెలిసిన న్యాయవాదులుగా సమాజ హితం కోసం పాటుపడాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందని అన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ కేంద్ర మంత్రి సర్వేసత్యనారాయణ

పేట్‌బషీరాబాద్, నవంబర్ 26 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, సూరారం డివిజన్ పరిధి నంబ్రాష్ నగర్ రాంలీల మైదానం వద్ద ఏర్పాటు చేసిన డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విగ్రహదాత కొలన్ హన్మంత్‌రెడ్డి, విశిష్ట అతిథిగా మాజీమంత్రివర్యులు సర్వే సత్యనారాయణలు హాజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం రోజున మహానీయుడు, రాజ్యాంగా నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. అంబేద్కర్ ఆశయసాధన దిశగా మనం అందరం పయనించాలన్నారు. కార్యక్రమంలో టిపిసిసి సెక్రటరీ జీవేందర్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు శ్రావణ్‌కుమార్, బెంబడి మల్లారెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, జేమ్స్, చాంద్‌పాష, వీరేష్‌గుప్తా, కాటం దేవయ్య, దళితసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మనస్తత్వ వేత్తలలో నైపుణ్యాభివృద్ధి పెంపొందిస్తాం

సైఫాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త: మనస్తత్వ వేత్తలతో నైపుణ్యాభివృద్ధి పెంపొందించడం, వారిని ప్రొఫెషనర్స్‌గా తయారు చేయడమే తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ యొక్క లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోతుకూరి రాంచందర్ చెప్పారు. శనివారం నాడిక్కడ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటర్‌డెన్స్‌న్ స్ట్రాటజీస్ ఇన్ కౌన్సిలింగ్' రెండు రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో పెట్రెగిపోతున్న విపరీత దోరణులకు కౌన్సిలింగ్ ద్వారా అడ్డుకట్ట వేయవచ్చునని చెప్పారు. కౌన్సిలర్‌కు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం కోసమే ఈ కార్యక్రమంలో ప్రదాన శిక్షకులుగా ఎంఊఆర్‌టి, ఇఊఈ (మైసూరు), ప్రొఫెసర్ ఎస్.రమా కౌన్సిలింగ్‌లో చేర్చాల్సిన జోక్యాలు గురించి శిక్షణ అందించడం జరిగిందన్నారు. సహ శిక్షకులుగా నేడు అర్చన నందూరి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అనిత సమార్ల, జె.బాలసుబ్రమణ్యం, పవిత్ర, సుచరిత, ధర్మరాజు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు అందినప్పుడే అభివృద్ధి

లంగర్‌హౌస్‌లోని అంబేద్కర్, జగ్జీవన్‌రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసిన నాయకులు

మెహిదీపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందినప్పుడే వారి అభివృద్ధి సాధ్యమవుతుందని టీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం లంగర్‌హౌస్‌లోని అంబేద్కర్, జగ్జీవన్‌రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి అంబేద్కర్ దేశనికి చేసిన సేవలను కొనియాడారు ఠాకూర్ జీవన్ సింగ్. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వా మ్య దేశం మనదని, దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌రన్నారు. కార్యక్రమంలో లంగర్‌హౌస్ డివిజన్ అధ్యక్షులు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి క్రిష్ణదాస్ నాయకులు పల్లవి, విజయలక్ష్మి, గోవింద్, వసంత్‌రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

నిజాంపేట, నవంబర్ 26 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి స్ప్రింగ్‌వ్యాలీలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈవేడుకలకు ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి వారికి ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్పస్వామి ఆశీస్సులతో అందరూ బాగుండాలని అభిలషించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్‌మెంబర్స్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 26, ప్రభాతవార్త : కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, కూకట్‌పల్లి పార్ట్ డివిజన్‌ల పరిధిలో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఇఇ గోవర్ధన్‌గౌడ్‌లతో కలిసి ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం అయ్యేలో చూడాలని సూచించారు. కాలనీ వాసులు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, ప్రజాక్షేత్రంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్ళాలని, ప్రజలకు ఎల్లవేలల అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని గాంధీ కార్పొరేటర్లకు, అధికారులకు సూచించారు.

వివేకానంద నగర్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వివేకానందనగర్ కాలనీలో ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ఆయన నివాసంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ భారత రాజ్యంగం అమలులోకి వచ్చిన రోజు నవంబర్ 26అని, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృసి మరువలేనిదని, వెలకట్టలేనిదని, ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ రంగారావు, లక్ష్మీనారాయణ, మోజేశ్, ఇబ్రహీం, రాము తదితరులు పాల్గొన్నారు.

యుకెలో విద్యావకాశాలు.. ప్రయోజనాలపై సెమ

18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి

నార్సింగి మున్సిపల్ పరిధిలోని గౌలిదొడ్డిలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ రేఖ యాదగిరి

నార్సింగి, నవంబర్ 26 ప్రభాతవార్త : 18.ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి పేర్కొన్నారు. శనివారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని గౌలిదొడ్డిలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రంను రేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం భారతదేశమని, 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ విధిగా ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరు కార్డును పొందితేనే ఎన్నికల్లో ఓటు వేసే హక్కును పొందుతారని, మన ప్రాంత అభివృద్ధికి పాటుపడే ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందని, ప్రజలకు తమ పాలకులను ఎన్నుకునే వజ్రాయుధమని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు పుర ప్రముఖులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కంటోన్మెంట్, నవంబర్ 26 పభాతవార్త: కంటోన్మెంట్ వికాస్ మంచ్ ఆధ్వర్యంలో పికెట్ చౌరస్తాలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డా. బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకలు సాయికుమార్, మురళీ యాదవ్, మధుకర్, సునిల్‌కుమార్, రాజేందర్, ప్రభుగుప్త, సంతోష్‌కుమార్, బాల నరసింహ్మ, వెంకట్ రావు, రాజగోపాల్, అధ్యక్షులు గడ్డం అబేల్, ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్, దేవేందర్, శ్యామ్‌రావు, ఎంపి రఫీ, జమీల్, సంజీవరావు, అంబాల శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు..



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సాయన్న

రెండో వార్డు అన్నానగర్‌లో రాజ్యాంగం అమోదించబడిన వేడుకలు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సాయన్న, మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి శ్రీనివాస్, పోన్నాల బాబు, నాగరాజు, ప్రకాష్, గంగుల శ్రీనివాస్, మల్లేష్,పనస సంతోష్, మొగిలి, ప్రవీన్, ఎల్లేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అందరు సమానంగా ఉండాలనేది అంబేద్కర్ లక్ష్యం

ఎర్రగడ్డ ఆనంద్‌నగర్‌లో డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ

యూసుఫ్‌గూడ, నవంబర్ 26, ప్రభాతవార్త : సమాజంలో దళితులతో పాటు సమానత్వం సౌభ్రాతృత్వం ప్రజలంతా సమానంగా బతకాలనీ సూచించిన గొప్ప మనసున్న మహానుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అనీ ఎర్రగడ్డ టిఆర్ఎస్ అధ్యక్షులు డి సంజీవ అన్నారు. శనివారం ఆనంద్ నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగం అంటే మతం కులం ప్రాంతం అనే బేధం లేకుండా అందరు సమానంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని సృష్టించారని ప్రజలంతా దానికి కట్టుబడి ఉండటం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దళిత రత్న గంటా మల్లేష్, శ్రీకాంత్, మహేందర్, రామ్‌చందర్, సదానంద్, ప్రభాకర్, తరుణ్, గంటా శ్రీను, రఘు, సత్యనారాయణ, నర్సింగరావు, వెంకటయ్య, రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని రూపొందించిన దినోత్సవాన్ని పురస్కరించుకుని చుడీబజార్ మాదిగ బంధుమిత్ర ప్రతినిధులు సుమన్‌కుమార్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎం.వెంకటేష్, రాజేష్,నరేష్,యాదయ్య పాల్గొన్నారు.

గృహ కార్మికుల కోసం సమగ్ర చట్టాన్ని రూపొందించాలి

తెలంగాణ డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

ధర్నా నుద్దేసించి ప్రసంగిస్తున్న తెలంగాణ డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ నాయకులు

ధర్నాచౌక్, నవంబర్ 26, ప్రభాతవార్త: గృహ కార్మికులు తమ కార్మిక హక్కులను పరిరక్షించుకోవటానికి, సామాజిక భద్రత కోసం భారత ప్రభుత్వం ఒక సమగ్ర చట్టాన్ని రూపొందించాలని తెలంగాణ డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాప కురాలు లిసి, అధ్యక్షులు ఆన్ జోసెఫ్, మాజీ అధ్యక్షురాలు సయోల రేణుక డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద గృహాలలో పనిచేసే మహిళా కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేసించి వారు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక సంఘం (ఐఎల్ఓ) 2011 లో కన్వెన్షన్ 189 ద్వారా ఇంటి పనిని ఒక గౌరవప్రదమైన పనిగా గుర్తింపునిచ్చిందని అన్నారు. కన్వెన్షన్ 189 వచ్చి 11 సంవత్సరాలు పూర్తి అయినా మన దేశంలో గృహ కార్మికుల కోసం సమగ్ర చట్టాన్ని తెచ్చేందుకు భారత ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల మంది గృహ కార్మికులుగా పనిచేస్తూ కుటుంబ బాద్య తలు మోస్తూ ఉంటే వారికి ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకాలు అమలుచేయకపోవటం విచారకరమని అన్నారు. గృహ కార్మికులను కార్మికులుగా గుర్తించి, వారిని సంక్షేమ బోర్డులో నమోదు చేయాలని, వారికి ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని జిల్లాల నుండి వచ్చిన గృహ కార్మికులు హాజరయ్యారు.

రజకులు, నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ పునరుద్ధరించండి

బేగంపేట నవంబరు 26,ప్రభాతవార్త: ప్రభుత్వం రజకులు,నాయి బ్రాహ్మణులను ప్రోత్సహించేందుకు ఉచితంగా అందిస్తున్న విద్యుత్ సరఫరాను నిలిపి వేసారని, వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ శనివారం భాజపా నాయకులు నెమలి ఆనంద్ బేగంపేట విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ఏ ఈ మధుసూదన్ ని కలిసి విజ్ఞప్తి చేసారు.కుల వృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా రజకులు, నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంట్ పథకంలో కేటాయించిన మీటర్లకు గత నెల విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ ను నిలిపివేసారు.ఆ తరువాత ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ ను పునరుద్ధరించాల్సి ఉండగా ఇప్పటి వరకు చాలా కనెక్షన్లను విద్యుత్ అధికారు లు పునరుద్ధరించకపోవడంతో లబ్దిదారులు ఇబ్బందులకు గురయ్యారు.ఈ కార్యక్రమంలో బేగంపేట భాజపా డివిజన్ ప్రధాన కార్యదర్శి మైసూర్ మధు,సతీష్,సురేష్,నిఖిల్, ప్రభు,రాజు,శ్రీను, కనకయ్య,సబిత,మనమ్మ,స్వరూప,ఉమాదేవి,తదితరులు ఉన్నారు.

సివరేజి పనులు ప్రారంభించిన కార్పొరేటర్

సికింద్రాబాద్, నవంబర్ 26 ప్రభాతవార్త: సీతాఫల్‌మండి డివిజన్ బ్రాహ్మణబస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద డివిజన్ కార్పొరేటర్ సామలహేమ సివరేజి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ రూ. 12 లక్షల వ్యాయంతో సివరేజీ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. పనులు త్వరితగతిని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలని అధికారులకు సూచించారు. ఈ కార్యాక్రమంలో కరాటేరాజు,జాకిర్, శైలేందర్, ఆరీఫ్, రవి, గగణ, రేవతి, విజయలక్ష్మీ, కాంతమ్మ ఇతర నేతలు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ నేతలు నోరును అదుపులో పెట్టుకోవాలి

కెసిఆర్.డౌన్.డౌన్ అంటూ ప్లేకార్డులను ప్రదర్శిస్తున్న బజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

అప్జల్‌గంజ్, నవంబర్ 26ప్రభాతవార్త: టిఆర్ఎస్ నేతలు తమ నోరును అదుపులో పెట్టుకోవాలని, ఇష్టానుసారంగా మాట్లాడడం ఎంత వరకు సమంజసమని జాంబాగ్‌డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌పై టిఆర్ఎస్ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ ఆధ్వర్యంలో డివిజన్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ డౌన్,డౌన్ డౌన్, కెటిఆర్ డౌన్, డౌన్ అంటూ ప్లేకార్డులను ప్రదర్శిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాకేష్ జైస్వాల్ మాట్లాడుతూ బిజెపి జాతీయ నాయకులపై టిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా వ్యాఖ్యాలు చేస్తే సహించేదిలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామకృష్ణ, రాజుయాదవ్,అనిల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాసాని, సుహాసిని

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 26, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఉప్పల పద్మావౌదరి ఆధ్వర్యంలో మధుర బ్యాంకేట్ హాలులో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, కూకట్‌పల్లి నియోజవకర్గం టిడిపి ఇంచార్జీ నందమూరి సుహాసిని విచ్చేసి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కెపిహెచ్‌బి డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలను శాలువాతో సత్కరించి, మొమెంటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షులు కందికంటి అశోక్‌గౌడ్, బిసిసెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి సతీష్, రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి హరిచంద్, వేణు, షేక్‌సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి, టిడిపి నేతలు

ఎమ్మెల్యే కాలేరు ఆధ్వర్యంలో మంత్రి తలసాని సమక్షంలో చేరిక

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి తలసాని, ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త: కాంగ్రెస్, టిడిపి,బిజెపి పార్టీలకు చెందిన పలువురు నేతలు టిఆర్ఎస్‌లో చేరారు. ఈమేరకు శనివారం అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూపతినాథ్, గ్రేటర్ టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి ఎస్.రాజేశ్వర్‌రావు, నల్లకుంట డివిజన్ టిడిపి అధ్యక్షులు జి.సురేష్‌కుమార్, బిజెపి సీనియర్ నాయకులు కె.హరికృష్ణ , బుచ్చయ్య చౌదరి, ఓంప్రకాశ్, రమేష్, యాదగిరి, లక్ష్మీనర్సింహ్మ, నాగేందర్ తదితరులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈసంర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో నల్లకుంట డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు మేడి ప్రసాద్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల కీలక నిందితుడు బాలమురుగన్ అరెస్ట్

పోలీస్ కస్టడీ కోరనున్న పోలీసులు

బేగంపేట నవంబరు 26, ప్రభాతవార్త : మాదక ద్రవ్యాల దందాలో కీలకంగా వ్యవహరించిన బాలమురుగన్ (48)ని హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్‌న్యూ) రాంగోపాల్‌పేట పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.గోవా కేంద్రంగా అంతర్జాతీయ స్థాయిలో మత్తు పదార్థాల వ్యాపారం నిర్వహిస్తున్న ఎడ్విన్ న్యూన్స్‌కు బాలమురుగన్ ప్రధాన అనుచరుడు.డ్రగ్స్ వ్యాపారం సాగిస్తూ తప్పించుకు తిరుగుతున్న న్యూన్స్‌ను హెచ్‌న్యూ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేసారు.అతడు ఇచ్చిన సమాచారంతో బాల మురుగన్ గోవాలో తలదాచుకున్నట్లు గుర్తించిన పోలీసులు స్థానిక న్యాయస్థానంలో హాజరు పర్చి ట్రాన్సిట్ వారెంట్‌పై నగరానికి తీసుకు వచ్చారు.బాలమురుగన్ రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ కేసులో ఉండి తప్పించుకు తిరుగుతున్నాడు. ఇతను గంజాయి,యాష్ ఆయిల్ సప్లై లో కీలక నిందితునిగా ఉన్నాడు.ఇతను మన దేశానికి చెందిన వాడు కావడంతో ఏయే రాష్ట్రాలకు సప్లై చేసాడు.ఆయా రాష్ట్రాల్లో ఇతనికి సంబంధించిన వినియోగదారులు, సరఫరా దారులు ఎంత మంది ఉన్నారు అన్న విషయాన్ని తెలుసుకునేందుకు అటు నార్కొటిక్స్ అధికారులు ప్రయత్నిస్తున్నారు.బాలమురుగన్ 15 ఏళ్లుగా ఎడ్విన్‌తో కల్సి వేలాది మందికి మాదక ద్రవ్యాలు సరఫరా చేసినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.బాలమురుగన్ రాజస్థాన్,హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, కేరళ, గోవాలలో బాల మురుగన్ హోటళ్లు ఏర్పాటు చేసినట్లు గుర్తించిన పోలీసులు.హోటళ్లు కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న బాలమురుగన్.బాలమురుగన్ జాబితాలో 2 వేల మంది వినియోగదారులు.గోవా నుంచి హైదరాబాద్ తీసుకు వచ్చిన పోలీసులు.అయితే బాల మురుగన్‌ను పోలీస్‌కస్టడీకి తీసుకుని పూర్తి స్థాయి వివరాలు సేకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

పాత పెన్షన్ కార్డులు సరే.. కొత్తవి ఎప్పుడు ఇస్తారు

రెవెన్యూ ఉద్యోగిని నూతనం పెన్షన్ల గురించి ప్రశ్నిస్తున్న బస్తీ వాసులు

బేగంపేట నవంబరు 26,ప్రభాతవార్త : పాత పెన్షన్ కార్డుల పంపిణీ సరే.కొత్తగా దరఖాస్తు చేసుకున్న పెన్షన్,షాదీ ముబారక్,కళ్యాణలక్ష్మిల మాటేంటి అంటూ ఎన్ బి టి నగర్ బస్తీవాసులు శనివారం సికింద్రాబాద్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ని నిలదీసారు.శనివారం బస్తీలో పెన్షన్ కార్డుల పంపిణీ జరుగుతుందని సమాచారం తో బస్తీ అధ్యక్షులు ఆర్.నాగరాజ్ గౌడ్ తో పాటు బస్తీ వాసులు కార్డులు పంపిణీ జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా తాము కొత్తగా దరఖాస్తు చేసుకున్న వాటి గురించి చెప్పాలని బస్తీ వాసులు పట్టుబట్టారు.దీంతో ఆర్ ఐ ప్రసన్న లక్ష్మి తాము పాత పెన్షన్ కార్డుల పంపిణీకి వచ్చామని,తాను ఇక్కడికి రాకముందు జరిగిన విషయాలపై తనకు సమాచార ం లేదని,అలాంటి సమాచారం కావాలంటే సికింద్రాబాద్ తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి తహశీల్దార్‌ను కలవాలంటూ సమాధానం ఇచ్చారు.దీంతో సంతృప్తి చెందని బస్తీ వాసులు తాము కొత్తగా దరఖాస్తు చేసుకున్న పెన్షన్,కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులపై విచారణ చేయాలని,ఇప్పటికే కొన్నింటిని రిజెక్టు చేయడంపై బస్తీ వాసులు నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా బస్తీ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ బస్తీలో పెన్షన్ కార్డుల పంపిణీ విషయం తెలుసుకుని బస్తీ వాసులంతా వచ్చామని, కొందరు తాము కొత్తగా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవెన్యూ అధికారులు తిరస్కరిస్తున్నారని, తన దృష్టికి తీసుకు వచ్చారని,తాను ఈ విషయాన్ని ఆర్ ఐ దృష్టికి తీసుకు వెళ్లానని,ఆమె ఈ విషయాన్ని తహశీల్దార్ ని అడగాలంటూ వెళ్లిపోయారన్నారు.ఈ విషయంపై సికింద్రాబాద్ తహశీల్దార్ బి.శైలజను ,ప్రభాతవార్త, వివరణ కోరగా ప్రస్తుతం పాత పెన్షన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు ఎవరైనా తమకు కావాల్సిన సమాచారం కోసం సికింద్రాబాద్ తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి తనను కలిసినట్లైతే తగిన సమాచారం ఇస్తానన్నారు.విధులు నిర్వర్తించేందుకు వచ్చిన రెవెన్యూ సిబ్బందిని అడ్డుకోకూడదని,తాము ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకే ఉన్నామని,ఆమె వివరణ ఇచ్చారు.

ఆపన్నహస్తమందించిన వారిని మరువొద్దు

తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్

నియంత్రణ నవలను ఆవిష్కరిస్తున్న గౌరీశంకర్, నరేందర్, బాలాచారి

రవీంద్రభారతి, నవంబరు 26 ప్రభాతవార్త : కష్టకాలం మీకంటూ నేనున్నానని అండగా నిలబడి ఆపన్నహస్తం అందించిన వారిని ఎన్నటికీ మరువరాదని, అలా కరోనా మహమ్మారి కబంధహస్తాల నుండి రాష్ట్ర ప్రజలకు ఎంతో భరోసానిచ్చి వారి ప్రాణాలను, కుటుంబాలను కాపాడిన ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన కృషి, ప్రభుత్వ సేవలు మరచిపోలేనివని, భావితరాలు గుర్తుంచుకోవడానికి వాటిని ఒక 'నియంత్రణ' నవలగా లిఖించడం కళ్లకుకట్టడం హర్షదాయకమని శనివారం మధ్యాహ్నం రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్‌లోని సాహిత్య అకాడమీలోని తన కార్యాలయంలో తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ ఆవిష్కరించి ఆ నవలా రచయిత కె.నరేందర్‌ను అభినందించారు. రచయిత దేశమంతా స్తంభించినప్పుడు సకల వృత్తుల చేతులాడనప్పుడు వారికి కావాల్సిన నిత్యావసర వస్తువులు, నగదు, సరుకుల పంపిణీని, ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలు, ప్రగతిని నవలలో చెప్పాడని, ఆసరా, కెసిఆర్ కిట్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కళ్యాణలక్ష్మి, రైతుబంధు పథకాలను వివిధ పాత్రల ద్వారా, కాళేశ్వరంలాంటి ప్రాజెక్టును బ్రహ్మయ్య పాత్ర ద్వారా చెప్పించడం అమోఘమని కొనియాడుతూ కరోనా లాకౌట్ సమయంలో హైదరాబాద్ నగరాన్ని కెటిఆర్ కనులకింపుగా, అద్దంలా తయారుచేయించిందీ, పేదప్రజలకు అండగా నిలుస్తూ గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులతోపాటు ప్రత్యేకించి గచ్చిబౌలి స్టేడియాన్ని ఆస్పత్రిగా మరల్చి వైద్యసేవలందించడం ప్రభుత్వ ముందుచూపుకు నిదర్శనమని అందరికీ సులువుగా అర్థమయ్యేరీతిలో నరేందర్ నవలా రచనా అద్వితీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బాలాచారి, డా. రవిశంకర్, ఎన్.కిషోర్, కె.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

బేగంపేట నవంబరు 26,ప్రభాతవార్త :పేదలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్న సహకారం వారికి వరం అని ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అన్నారు. నగరంలోని హయత్ నగర్ కు చెందిన సీ.నాగేందర్‌రావు అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని వారి కుటుంబ సభ్యులు వాణీదేవి దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన వాణీదేవి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారికి రూ 2,50,000లు మంజూరు చేయించారు. ఉప్పల్ పీర్జాదిగూడా కు చెందిన ఏ.జయలక్ష్మి కి రూ 60,000లు, నల్లగొండ జిల్లా పెదవూరకు చెందిన జయమ్మకు రూ 40,000లు,చెక్కులు, ఎల్ఓసీలను శనివారం వారికి అందజేసారు.

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ కోర్టు కార్యాలయం
ఎల్.బి.నగర్ వద్ద రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్

టెండరు ప్రకటన

Dis.No.2787/eCourts/2022 తేదీ: 01.11.2022

రంగారెడ్డి యొక్క యూనిట్‌లో పని చేస్తున్న కొత్తగా నియమింపబడిన న్యాయశాఖ అధికారుల వినియోగం నిమిత్తం బ్రాండెడ్ మొబైల్ ఫోన్‌ల (డ్యూయల్ సిమ్) సరఫరా కొరకు పేరొందిన సంస్థలు/సరఫరాదారులు నుండి సీల్డు కొటేషన్లు రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జీవారు ఆహ్వానిస్తున్నారు. సుమారుగా మొబైల్ ఫోన్‌ల సంఖ్య మరియు ప్రైస్ రేంజ్ (అన్ని పన్నులు కలుపుకొని) ఈ క్రింది విధంగా...

క్ర.సం.	అవసరమైన పరికరాల సంఖ్య	ఒక్క పరికరానికి ధర పరిమితి (అన్ని పన్నులు కలుపుకొని)
1	02 సం.లు	39,000/-
2	07 సం.లు	29,999/-

కాగోరు బిడ్డర్లు వారి సీల్డు కొటేషన్‌లను, పేరొందిన బ్రాండ్‌లు/తయారీ మరియు సంబంధిత వారంటీ పత్రాలతో సీల్డు కవర్‌లలో దాఖలు చేయవలెను. సీల్డు కొటేషనులు, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జీ రంగారెడ్డి జిల్లా పేరులో, ఎన్వలప్ పై **"మొబైల్ ఫోన్ పరికరాల సరఫరా నిమిత్తం కొటేషన్"** అని పైన రాసి పోస్ట్ ద్వారా లేదా స్వయంగా 09.12.2022న సా.5.00 గం. లేదా ముందుగా డిస్ట్రిక్ట్ కోర్టు ఎల్.బి.నగర్ వద్దకు చేరేటట్లుగా పంపవలెను. అవసరమైన పరికరాల సంఖ్యను తగ్గించుట లేదా పెంచుటకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జవారు హక్కు కలిగి ఉన్నారు. ఏ కారణం వ్యక్తీకరించవలసిన అవసరం లేకుండానే ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి ఏ కొటేషన్ లేదా అన్ని కొటేషనులు అంగీకారం లేదా తిరస్కరణ హక్కు కలిగి ఉన్నారు.

సం/- ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి, రంగారెడ్డి జిల్లా

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్, కోర్టు కార్యాలయం
ఎల్.బి.నగర్ వద్ద రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్

టెండరు ప్రకటన

Dis.No.2786/eCourts/2022, తేదీ: 01.11.2022, 21.09.2022 తేదీ ఈ కార్యాలయపు టెండర్ ప్రకటన కొనసాగింపుగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి "రంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి యూనిట్‌లో వివిధ ప్రదేశాలలో స్థాపించబడిన వేర్వేరు సామర్థ్యాలతో ఆన్‌లైన్ UPSల యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్" (AMC) కొరకు పేరొందిన ఏజెన్సీలు/సర్వీస్ ప్రొవైడర్‌ల నుండి సీల్డు కొటేషనులు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.	కోర్టు కాంప్లెక్స్ పేరు	పరిమాణం	UPS సామర్థ్యం
1	డిస్ట్రిక్ట్ కోర్టు కాంప్లెక్స్ ఎల్.బి.నగర్ వద్ద	04	15 KVA
2	VI అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి-కోర్టు కాంప్లెక్స్ కూకట్‌పల్లి వద్ద	01	20 KVA
3	జూనియర్ సివిల్ జడ్జి-కం-XXIV అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ హయత్‌నగర్ వద్ద	01	10 KVA
4	ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి-కం-XIV అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, సైదాబాద్ రాజేంద్రనగర్ వద్ద	01	10 KVA
5	ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి-కం-XXV అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, సైదాబాద్ మహేశ్వరం వద్ద	01	10 KVA
6	జూనియర్ సివిల్ జడ్జి-కం-XXVII అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, సైదాబాద్ మహేశ్వరం వద్ద	01	10 KVA
7	జూనియర్ సివిల్ జడ్జి-కం-జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ చేవెళ్ల వద్ద	01	10 KVA

సీల్డు కొటేషనులు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ పేరులో ఎన్వలప్ పైన **"ఆన్‌లైన్ UPS-రంగారెడ్డి యూనిట్ నిమిత్తం AMC"** అని రాసి పోస్ట్ ద్వారా లేదా స్వయంగా డిస్ట్రిక్ట్ కోర్టు ఎల్.బి.నగర్ వద్దకు, 09.12.2022 తేదీన సా.5.00 గం. లేదా ముందుగా చ

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి వినతి

వినతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, నవంబరు26 ప్రభాతవార్తః హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీఆర్ఎస్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో కాలనీల ప్రతినిధులు శనివారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీల ప్రతినిధులు మాట్లాడుతూ ఫాతీమానగర్‌లో పీర్లకొట్టం నిర్మాణానికి నిధుల మంజూరు, హనుమాన్‌నగర్, విద్యానగర్‌లో భూగర్భ డ్రైనేజీ, సింగిల్ ఫేజ్‌నుంచి త్రీఫేజ్ కరెంట్, డిఫెన్స్ కాలనీలో కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ ఏర్పాటు, మిదాని కాలనీలో సీసీరోడ్లకు నిధులు అందించాలని, ఆర్టీసీ మజ్దూర్ కాలనీలో రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరించాని, హయత్‌నగర్ పాత గ్రామంలో సీసీరోడ్లు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని సమస్యల తీవ్రతను బట్టి నిధులను కేటాయించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సింగిరెడ్డి మల్లీశ్వరి, డ్యాగాల రాకేష్‌కుమార్, జంగయ్య, మనోజ్, కాలనీల ప్రతినిధులు సత్తయ్య, సత్తిరెడ్డి, నయీమ్, సురేష్, చంద్రశేఖర్‌రెడ్డి, అంజయ్యగౌడ్, నర్సింహ, జంగయ్య, రమేష్ పాల్గొన్నారు.

ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సేవలు

టిఫా స్కానింగ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల, సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యాం

మలక్‌పేట, నవంబర్ 26 ప్రభాతవార్త : మలక్‌పేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఏరియా ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో టిఫాస్కానింగ్ యంత్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యాం, ఆర్ఎంఓ డాక్టర్ మల్లికార్జునప్ప, వైద్యులు శ్రీనివాస్, సిబ్బంది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సాహెబ్‌నగర్‌లో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దాతలు

వనస్థలిపురం, నవంబర్ 26 ప్రభాతవార్త : బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో సాహెబ్‌నగర్ శ్రీ అభయాంజనేయస్వామి కమిటీ ఛైర్మన్ కొత్త శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ త్రినేత్రాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు 41 రోజులపాటు చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని సాహెబ్‌నగర్ గౌడ సంఘం అధ్యక్షుడు కొత్త మహేష్‌గౌడ్,నక్క ఉమేష్‌యాదవ్, నక్క శ్రీనివాస్‌యాదవ్‌లు శనివారం ప్రారంభించారు. జనవరి 6 వరకు నిత్యాన్నదానం ఉంటుందని శ్రీధర్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, మాధవరం నర్సింహారావు, ఉమేష్‌గౌడ్, బిక్షపతి, దేవేందర్‌గౌడ్, వికాస్, సంగీత, రాంబాబు, చంద్రశేఖర్, సైదులు, శ్రీకాంత్, నగేష్‌గౌడ్, రవి, దాస్‌గౌడ్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘననివాళులు

పెద్దఅంబర్‌పేటలో నివాళులర్పిస్తున్న ఛైర్‌పర్సన్ చెవుల స్వప్న

హయత్‌నగర్, నవంబరు 26 ప్రభాతవార్తః భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ చెవులస్వప్న రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుంట్లూర్‌లో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామమల్లేష్, టీఆర్ఎస్ మున్సిపల్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఈదమ్మల బలరాంలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రావినారాయణరెడ్డి కాలనీలో సీపీఐ నాయకులు రవీంద్రాచారి, యాదిరెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, హరిసింగ్‌నాయక్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హయత్‌నగర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర రవీందర్, పారందస్వామిలు అంబేద్కర్‌కు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ద్వారా దేశ సమైక్యత, సమగ్రత, లౌకిక ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ జరుగుతోందన్నారు. విలువలతో కూడిన పాలన, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాజ్యాంగాన్ని నిర్మించారని తెలిపారు.

మంచినీటి సమస్య పరిష్కరించండి : కార్పొరేటర్ బండారు శ్రీవాణి

జిఎం జాన్‌షరీప్‌తో సమావేశమైన కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్, అక్టోబరు 26 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ సత్యనగర్,సాయికృష్ణకాలనీ, బాలకృష్ణనగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీలలో సివరేజీ పైప్‌లైన్ సమస్యతోపాటు, లో ప్రెషర్‌తో తాగు నీటి సమస్య నెలకొందని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జల మండలి జిఎం జాన్‌షరీప్, డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, మేనేజర్ పల్లె రవీందర్, కిషన్‌లతో సమావేశమై పలు సమస్యలు విన్నవించారు. అనంతరం కార్పొరేటర్ శ్రీవాణి మాట్లాడుతూ రామంతాపూర్‌లో నీటి సమస్య కారణంగా ఇబ్బందులు వస్తున్నాయని, డ్రైనేజీవ్యవస్థ పూర్తిస్థాయిలో లేదని, మిగిలిన ప్రాంతాల్లో కూడా పైప్‌లైన్ వేయాలని సూచించారు. తక్కువ ప్రెజర్‌తో నీటి సరఫరా రావడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట కొత్త పైప్‌లైన్లు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, నిశాంత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పిఎస్‌లో ఘనంగా స్వర్ణోత్సవ క్రీడోత్సవ వేడుకలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ప్రిన్సిపల్ డా.నరసింహారెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 26 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ స్వర్ణత్సోవాల సందర్భంగా 43వ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి, ఐటిశాఖ సలహాదారులు జయేష్‌రంజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడా జ్యోతి వెలిగించారు. ప్రిన్సిపల్ డా.సల్లారం నరసింహారెడ్డి స్వాగత ఉపన్యాసం చేశారు. విద్యార్థి నాయకులు తలసాని కార్తీక్‌రెడ్డి, శివానీ, సతీష్ కద్వేత్ విద్యార్థులకు మార్గ దర్శనంలో విద్యార్థులు కవాతు చేశారు.నర్సరీకి చెందిన చిన్నారులు క్రీడా విన్యాసం, యోగా సనాల ప్రదర్శన, పరుగు పందాల పోటీలు, ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ హెచ్‌పిఎస్‌లో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత రంగాల్లో రాణించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు డా.సల్లారం నరసింహారెడ్డి, సొసైటీ ఛైర్మన్ గుస్సినోరియా, రామసాయం రఘురాంరెడ్డి,ఫయాజ్‌ఖాన్, ఉపేందర్‌బాబు, వేణు, వినోద్, అశ్విన్, కాంతారావు, మాదవ్ డియో సరస్వతి, పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శేషసాయికాలనీ సమస్యల పరిష్కారానికి చర్యలు : పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ శేషసాయినగర్‌లో డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 26 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ పరిధిలోని శేషసాయికాలనీ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎం. పరమేశ్వర్‌రెడ్డికి విన్నవించారు. ఈ మేరకు శనివారం శేషసాయినగర్ నుంచి వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు చేపడుతున్న కొత్త డ్రైనేజీ పనులు, సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ద్వారాకనగర్ చౌరస్తా నుంచి శ్రీశ్రీ నగర్ మీదుగా కొత్తగా వేస్తున్న పైప్‌లైన్ పనుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో మురుగునీటి సమస్య ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని స్థానికులు విన్నవించారు. దీంతో ఆయన స్పందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. స్థానికులను సమన్వయం చేసుకుని పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు నర్సయ్య, విప్లవ్‌రెడ్డి, సత్తిరెడ్డి, రంగారెడ్డి, హనుమంత్, సురేష్, హనుమంతరావు, వెంకటేశ్వరరావు, రమేష్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్ష కఠినమైనది : అందెల

సరూర్‌నగర్, నవంబర్ 26 ప్రభాతవార్త: దీక్షల్లో అన్నింటి కంటే కఠినమైన దీక్ష అయ్యప్ప స్వామి దీక్ష అని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు నాదర్‌గుల్ సమీపంలోని రాగన్నగూడ శనివారం జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించిన ఆయన మాట్లాడుతూ కఠిన నియమ నిష్ఠలతో దీక్ష చేస్తూ అయ్యప్పను సేవిస్తున్న స్వాములు ధన్యులని అన్నారు. దీక్షలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ రాజ్యాంగం జాతీయ గ్రంథంలాంటిది: శంకర్‌రెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 26 ప్రభాతవార్త: అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత దేశ జాతీయ గ్రంథం లాంటిదని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బాలాపూర్‌లో బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గుండె నాగార్జున బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ అనీ అట్టి మహానుభావుడు రచించిన దేశంలో మనం ఉండడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, కుంటి భాస్కర్, లక్ష్మారెడ్డి, సంపత్‌రెడ్డి, క్యారగారి చిన్న సంజీవ, అరవింద్, నవారు శ్రీనివాస్‌రెడ్డి, చిత్రం శ్రీనివాస్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణకు మరో అవకాశం : బన్నాల గీత

ఉప్పల్, అక్టోబరు 26 ప్రభాతవార్త : ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల కోసం మరోసారి అవకాశం కల్పించాలని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఈ మేరకు చిలుకానగర్ డివిజన్‌లో కొత్త ఓటర్ల నమోదు, సవరణను ఆమె పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేర్లు మరోసారి సరిచూసుకోవాలని సూచించారు. జాబితాల్లో పేర్లు లేని వారు అక్కడే దరఖాస్తులు ఇవ్వవచ్చని సూచించారు. జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిని ప్రతి ఒక్కరికి ఓటుహక్కు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నాట్య ప్రదర్శనలు

ఉప్పల్, అక్టోబరు 26 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భారతీయ కళాక్షేత్రం, శ్రీ సాయినాద్ ఆధ్వర్యంలో భక్తి సంగీతాలు, కూచిపూడి నాట్య ప్రదర్శన, కోలాటం ప్రదర్శనలు నిర్వహించారు. భక్తి సంగీతం కార్యక్రమంలో అన్నమాచార్య కీర్తనలు, మాధవ కేశవ, బిజీ గణపయ్య, హరహర మహదేవ, గోదాదేవి సంకీర్తనలను పల్లవి, చేతన, రిషిక, ప్రణవ, విదు, ఉత్తర తదితరులు అలపించారు. శ్రీ రాజరాజేశ్వరి బృందం కోలాటం నిర్వహించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో మల్లికార్జున కౌతం, మూషికవాహన, చిన్న వినాయక కౌతం, రామాయణ శబ్దం, జనుత శబ్దం తదితర అంశాలను మనసి, మనీషా, మేధా, లోహిత, హర్షిని, ప్రణిత, లక్ష్మిశ్రీ, రిషిత, చిన్మయి తదితరుల తమ ప్రదర్శనలతో మెప్పించారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వహకులు తెలిపారు.

బాలాపూర్ టెంపుల్స్ అభివృద్ధికి సహకరించాలని మంత్రికి వినతి

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఆలయ ఛైర్మన్ కృష్ణారెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 26 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లోనున్న అతి పురాతనమైన సంతాన వేణుగోపాలస్వామి, మహాదేవ ఆలయాల అభివృద్ధికి సహకరించాలని ఆలయ కమిటీ ఛైర్మన్ కొలను కృష్ణారెడ్డి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కోరారు. శనివారం ఆయన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులతో కలిసి మంత్రి వద్దకు వెళ్ళి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి ఆలయాల పరిస్థితిని మంత్రికి వివరించారు. ఈ రెండు ఆలయాలకు ధూప దీప నైవేద్యాల కోసం దేవాదాయ శాఖ తరపున నిధులు మంజూరు చేయించాలనీ అదే విధంగా శిథిలావస్థలోనున్న కోనేరుకు మరమ్మతులు నిర్వహించి భక్తుల సౌకర్యార్థం షెడ్డును నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, రామోజు ఆంజనేయచారి, గడ్డం వెంకటేష్, నాయకుడు వంగేటి లక్ష్మారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, జూకంటి సురేష్‌గౌడ్ లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కఠోర శ్రమ వల్లే రాజ్యాంగ నిర్మాణం : మేయర్

సమావేశంలో ప్రసంగిస్తున్న పారిజాత: పక్కన చల్లా తదితరులు

సరూర్‌నగర్, నవంబర్ 26 ప్రభాతవార్త: అంబేద్కర్ పుణ్యమా అని నేడు రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ అంబేద్కర్ కఠోర శ్రమ చేయడం వల్లే రాజ్యాంగ నిర్మాణం సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఎర్ర జైహింద్‌కుమార్, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, అబ్దుల్ బారీ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి..



డివిజన్ కార్యవర్గ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు

నేరెడ్‌మెట్ నవంబర్ 26 ప్రభాతవార్త: టిఆర్ఎస్ పార్టీ ఆదేశాలమేరకు డివిజన్ కార్యవర్గ సమావేశం శనివారం వాయుపురిలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో బూత్ ఇన్‌చార్జీలను నియమించిన అనంతరం వారికాలనీల్లో సుమారు 100 ఓటర్లను టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ సునితరాముయాదవ్, సర్కిల్ టిఆర్ఎస్ అధ్యక్షులు పిట్ల శ్రీనివాస్, నాయకులు రాముయాదవ్, అనం తరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మీర్‌పేట్‌లో ప్రజా సంఘాల నేత అశోక్ సంస్మరణ సభ

సరూర్‌నగర్, నవంబర్ 26 ప్రభాతవార్త: ప్రజా సంఘాల, కార్మిక ఉద్యమ నాయకుడు, సిఐటియు జిల్లా నేత అశోక్ సంస్మరణ సభ మీర్‌పేట్ చౌరస్తాలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ప్రజా సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన అశోక్ అకాల మృతి ప్రజా సంఘాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.చంద్రమోహన్, డి.కిషన్, డి.జగదీశ్, దాసరి బాబులతో పాటు కార్మికులు సిహెచ్ ప్రేమాజీ, యాదగిరి, బావమ్మ, నర్సింహ, లలిత, స్వరూప, శోభ, బిక్షపమ్మ, కళమ్మ, పొన్నమ్మ, తులసయ్య, సత్తయ్య, బల్వంత్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యక చర్యలు : ఎమ్మెల్యే బేతి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

నాచారం, నవంబర్ 26 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజక వర్గ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మల్లాపూర్ డివిజన్‌లో కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే రూ. 53.2 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని డివిజన్లలో కోట్లాది రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసీ శంకర్, నాచారం ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, ఈఈ రూప, ఏఇ ప్రశాంతి స్థానిక నాయకులు పళ్ల కిరణ్‌కుమార్ రెడ్డి, వాసుగౌడ్, కుంటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసిలో టికెఆర్ కాలేజీ విద్యార్థులకు బంగారు పతకాలు

విద్యార్థులను అభినందిస్తున్న తీగల కృష్ణారెడ్డి

సరూర్‌నగర్,నవంబర్ 26 ప్రభాతవార్త: ఎన్‌సిసిలో బంగారు పతకాలను సాధించిన టికెఆర్ కళాశాల విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే, టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి అభినందించారు. కళాశాల ఎన్‌సిసికి చెందిన హవ్యవ, నాగలిఖితరెడ్డిలు ఆల్‌ఇండియా నవసైనిక్ క్యాంపు సందర్భంగా బంగారు పతకాలను సాధించారు. ఈ నేపథ్యంలో క్యాంపు నుండి తిరిగివచ్చిన వారిని శనివారం కాలేజీలో తీగల అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టికెఆర్ కాలేజీ యాజమాన్యం ప్రోత్సాహం వల్లే విద్యార్థులు చదువుతో పాటు ఎన్‌సిసి, స్టోర్స్‌లలో కూడా రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డివి రవిశంకర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డమీది లోఈ్మ నర్సింహారెడ్డి, ఎన్‌సిసి చీఫ్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ కళ్యాణంలో పాల్గొన్న ఉప్పల

ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తను సన్మానిస్తున్న దృశ్యం

ఎల్.బి.నగర్, నవంబర్ 26 ప్రభాతవార్త: శ్రీ రామ దూత సేవా సమితి ఆధ్వర్యంలో కొత్తపేట వాసవీ కాలనీ అష్టలక్ష్మి దేవాలయం దగ్గర పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ జీయర్ స్వామి, శ్రీ త్రిదండి అహోబిల జీయర్ స్వామి, శ్రీ నాథ జీయర్ స్వామి మంగళాశాసనంతో సుందరకాండ పారాయణం, సంక్షేప రామాయణ హోమంలో బాగంగా శనివారం సీత రామ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్‌నాయకత్వంలో హిందూ దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడిపాటి నాగేందర్ ,ఓరుగంటి రవికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

తుర్కయంజాల్, నవంబర్ 26 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో తుర్కయంజాల్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు పురుషోత్తం, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బచ్చిగళ్ళ రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రధాని మోడీ 2015లో అధికారికంగా ప్రకటించారని పంచ తీర్థాల పేరుమీద అంబేద్కర్‌కు సంబంధించిన 5 స్థలాలను గుర్తించి అభివృద్ధి చేశారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు తూళ్ళ నరసింహగౌడ్, జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి రజినీరెడ్డి, నాయకులు పలుస శ్రవణ్‌కుమార్‌గౌడ్, మల్లెల ప్రేమ్‌సాయి, మైలారం బాబు, నాయిని సంజీవరెడ్డి, మాద శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలి : ఎంపిపి బూర రేఖ

సమావేశంలో పాల్గొన్న ఎంపిపి బూర రేఖ తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 26 ప్రభాతవార్త : అబ్దుల్లాపూర్‌మెట్ మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి బుర్ర రేఖా మహేందర్‌గౌడ్ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం బిఆర్‌అంబేద్కర్ నాయకత్వంలో ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా రచించిబడిందన్నారు. ప్రతిపౌరుడు గౌరవించి రాజ్యాంగ సమగ్రతను తద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బింగి దేవదాస్‌గౌడ్, వైస్ యంపిపి కొలను శ్రీధర్‌రెడ్డి, యంపిటిసీలు గ్యార బాల లింగస్వామి, కేశెట్టి వెంకటేష్, చేగూరి వెంకటేష్, కో ఆప్షన్ సబ్యులు మహమ్మద్ గౌస్, ఎంపిడిఓ మమతాబాయి, ఎంఇఓ హీర్యనాయక్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

స్కానింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

**వనస్థల